క్లుప్తంగా

రిమ్స్‌లో పీజీ సీటు సాధించిన రైతుబిడ్డ


శ్రీకర్‌కు మిఠాయి తినిపిస్తున్న తండ్రి చిన్నారెడ్డి

మామడ: మండలంలోని కొరిటికల్ గ్రామానికి చెందిన ఏలేటి చిన్నారెడ్డి–లక్ష్మి దంపతుల కుమారుడు శ్రీకర్‌రెడ్డి నీట్ పరీక్షలో జాతీయస్థాయిలో 5,060 ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 144వ ర్యాంకు సాధించి ఆదిలాబాద్ రిమ్స్‌లో జనరల్ మెడిసిన్ విభాగంలో సీటు సాధించాడు. ఇతడు ఎంబీబీఎస్ రిమ్స్‌లోనే పూర్తి చేశాడు. సీటు రావడంపై కుటుంబసభ్యులు,స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

ముగిసిన వేలం

కడెం: మండలంలోని దిల్దార్‌నగర్ సమీపంలోని శ్రీ అక్కకొండ ఆలయ బ్రహ్మోత్సవాల్లో లడ్డూప్రసాద, పార్కింగ్, కొబ్బరికాయలు విక్రయించేందుకు గురువారం దిల్దార్‌నగర్ జీపీ కార్యాలయంలో వేలంపాట నిర్వహించారు. లడ్డూల విక్రయానికి రూ.26 వేలు, కొబ్బరికాయల విక్రయానికి రూ.46 వేలకు నిర్మల్‌కు చెందిన రమేశ్, పార్కింగ్‌ను రూ. నాలుగు వేలకు మేకల రాజేశ్‌రెడ్డి దక్కించుకున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మణ్ పేర్కొన్నారు.

పుస్తె, మెట్టెలు అందజేత

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి చెందిన ఒడ్డేటి పూల–పోషన్న దంపతుల కూతురు మౌనికకు వివాహం నిశ్చయమైంది. ఖానాపూర్‌కు చెందిన టీకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కృష్ణంరాజు పుస్తెమెట్టెలు సమకూర్చగా.. గురువారం టీకేఆర్ ఫౌండేషన్ సభ్యులు యువతికి అందజేశారు.

స్టడీ మెటీరియల్ అందజేత

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 17 మంది పదోతరగతి (ఉర్దూ మీడియం) విద్యార్థులకు గురువారం ఏఐఎంఐఎం నాయకులు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఏఐఎంఐఎం నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అజీమ్ బిన్ యాహియా, మాజీ కౌన్సిలర్ అరుల్ అసద్, ఎంఐఎం పట్టణ సంయుక్త కార్యదర్శి సయ్యద్ చాంద్ పాషా, తయ్యబ్బిన్ సలాహ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విధుల్లోకి కొత్త అధ్యాపకులు


విధుల్లో చేరిన అధ్యాపకులు

కుంటాల: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పలువురు అధ్యాపకులు విధుల్లో చేరారు. గోపికృష్ణ (ఇంగ్లిష్), బండారి గజేందర్ (ఎకనామిక్స్), సాధన (జువాలజీ), ఆనంద్ కిశోర్ (తెలుగు), స్రవంతి (కెమిస్ట్రీ) అధ్యాపకులను నియమిస్తూ డీఐఈవో పరశురాం ఉత్తర్వులు జారీ చేశారు.

పెండింగ్ వేతనాలు ఇప్పించాలి

సారంగపూర్: పెండింగ్ వేతనాలు అందించాలని కోరుతూ గురువారం మండలంలోని ఈజీఎస్ సిబ్బంది ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈజీఎస్ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఏపీఓ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కుటుంబపోషణకు ఇబ్బంది పడుతున్నామని వెంటనే మూడు నెలల వేతనాలు ఇప్పించాలని కోరారు. సంక్రాంతి పండుగ సమయంలోనూ ప్రభుత్వ పథకాల సర్వే చేపట్టామని అన్నారు. టీఏలు, ఎఫ్ఏలు, సీఓలు, తదితరులు ఉన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

కుంటాల: సమయం వృథా చేయకుండా పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మోహన్‌రావు పటేల్ ప్రజాట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పటేల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని లింబా(కె), ఓలా ఉర్దూ మీడియం, గందె శంకర్ మెమోరియల్, కుంటాల ఉన్నత, ఆదర్శ పాఠశాలల్లో చదివే 300 మంది పదోతరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే


అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఖానాపూర్: కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు జహీర్ అహ్మద్‌కు మాతృవియోగం కావడంతో గురువారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పరామర్శించారు. పట్టణంలో నిర్వహించిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యేతోపాటు నాయకులు పాల్గొన్నారు.

‘మహా’ కూలీలకు ఉపాధి

- పసుపు తవ్వకాలకు వస్తున్న పొరుగు రాష్ట్ర వాసులు
- వరినాట్లతో స్థానికంగా దొరకని కూలీలు


పీచరలో పసుపు తవ్వకంలో నిమగ్నమైన మహారాష్ట్ర కూలీలు

లక్ష్మణచాంద: మండలంలోని వివిధ గ్రామాల్లో పసుపు తవ్వకాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం వరినాట్లు కూడా జోరుగా సాగుతుండటంతో స్థానికంగా కూలీలు దొరకని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే వరినాట్ల కోసం బిహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి కూలీలు వచ్చి ఉపాధి పొందుతున్నారు. దీనికి తోడు పసుపు తవ్వేందుకు మహారాష్ట్ర నుంచి కోసం కూలీలు గ్రూపులుగా వచ్చారు.

ఎకరానికి రూ.18వేలు..

లక్ష్మణచాంద మండలంలోని 18 గ్రామపంచాయతీల పరిధిలోని 23 గ్రామాల్లో వానాకాలంలో 2,500ఎకరాల్లో పసుపు సాగు చేసినట్లు వ్యవసాయాధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ కూలీల కొరత ఉంది. పసుపు పంట తవ్వకం సకాలంలో పూర్తవాలనే ఉద్దేశంతో రైతులు సైతం ఎకరాకు రూ.18 వేల నుంచి రూ.20వేల వరకు మహారాష్ట్ర కూలీలకు ఇచ్చి పనులు పూర్తయ్యేలా చూసుకుంటున్నారు.

మన దగ్గర కూలీలు దొరకకనే



వరినాట్లు, పసుపు తవ్వకాలు ఒకేసారి ఉండటంతో కూలీలు దొరకడం లేదు. దీంతో పసుపు పంట తవ్వేందుకు మహారాష్ట్ర నుంచి వచ్చిన కూలీలకు ఎకరాకు రూ.18వేలు ఇస్తున్నాం.

– నరేశ్, పీచర

ఉపాధి పొందుతున్నాం



మహారాష్ట్రలో ఈ సమయంలో ఉపాధి లేకపోవడంతోనే లక్ష్మణచాంద మండలానికి వచ్చాం. ఆయా గ్రామాలకు వెళ్లి పనులు చేస్తున్నాం. ఎక్కడైనా అదే కష్టం. ప్రస్తుతం ఇక్కడ ఉపాధి పొందుతున్నాం.

– దత్త, మహారాష్ట్ర

రోజుకు రూ.500 కూలి



ఎకరంలో పసుపు తవ్వేందుకు రూ.18 వేలు తీసుకుంటున్నాం. మా గ్రూపులో 18 మంది ఉన్నాం. మూడు రోజుల్లో ఈ పని పూర్తి చేస్తున్నాం. దీంతో రోజు మాకు రూ.500 నుంచి రూ.600వరకు గిట్టుబాటు అవుతోంది.

– ప్రకాశ్, మహారాష్ట్ర

మహాత్ముడికి ఘన నివాళి


కుంటాలలో పూలమాల వేస్తున్న అధ్యాపకులు


సోన్ : న్యూవెల్మల్‌లో గాంధీ విగ్రహం వద్ద..


నిర్మల్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కడెంలో నివాళులర్పిస్తున్న నాయకులు

కుంటాల: స్వాతంత్య్రం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరులను మరువవద్దని ఎంపీవో ఎంఏ రహీంఖాన్ పేర్కొన్నారు. గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని కుంటాల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, కార్యదర్శి రాజబాపు, సిబ్బంది ఉన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరు, కుంటాల గ్రామాల్లో గాంధీ వర్ధంతి నిర్వహించారు. కుంటాల ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఆదర్శ పాఠశాలలో ఆదిలాబాద్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, నెహ్రూ యువ కేంద్రం సిబ్బంది మజీద్, పడకంటి దత్తాద్రి, పెంటవార్ దశరథ్, బోగ గోవర్ధన్, రవి పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: మహాత్ముడు చూపిన బాటలో అందరూ ముందుకు సాగాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ ఎంబడి రాజేశ్వర్ అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జిల్లాకేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో శ్రీహరిరావు.. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు అతిక్ హైమద్, కాంగ్రెస్ నాయకులు గాజుల రవికుమార్, సభా కాలీ మ్, దేవరకోట దేవస్థానం సభ్యులు సంతోష్, రాథోడ్ అంబాజీ, నాంపెల్లి నర్సయ్య, సలీమ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యకాంత్, కాంబ్లీ, రవి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు రాకేశ్ పాల్గొన్నారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్‌లో మహాత్ముడి విగ్రహానికి నివాళులర్పించారు. వీడీసీ చైర్మన్ రొడ్డ రాజేశ్వర్, సభ్యులు పెద్ద లక్ష్మణ్, సి.గంగాధర్, జంగం గంగాధర్, నరసయ్య పాల్గొన్నారు.

కడెం: మండలకేంద్రంలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్, సతీశ్‌రెడ్డి, భూషణ్, శంకర్ తదితరులున్నారు.

కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి

- మంత్రి సీతక్క


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

భైంసా: పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి, మంత్రి సీతక్క అన్నారు. గురువారం బాసరలోని ఓ ప్రైవేటు సత్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పార్టీ కార్యకర్తలంతా ఐక్యంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు కలిసి పని చేస్తేనే విజయ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం కార్యకర్తల సమస్యలు తెలుసుకొని.. దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావుపటేల్, మాజీ ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, వేణుగోపాలాచారి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ పలువురు పార్టీ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీతక్కను కలిసిన టోల్ ప్లాజా కార్మికులు

సోన్: తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం మంత్రి సీతక్కతోపాటు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారిని బాసరలో కలిసి విన్నవించారు మండలంలోని గంజాల్ టోల్ ప్లాజాలో పని చేస్తున్న కార్మికులు. నూతన యాజమాన్యం వేతనాలు తగ్గిస్తామని.. సగం మందిని విధుల్లోంచి తొలగిస్తామని భయపెడుతున్నారని.. తమకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని వేర్వేరుగా కలిసి విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్, మాజీ సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, టోల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతో విద్యాబోధన


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత

తానూరు: అంగన్‌వాడీలో చిన్నారులకు ఆటపాటలతో విద్య బోధించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత సూచించారు. గురువారం మండలంలోని ఎల్వి అంగన్‌వాడీ కేంద్రంలో క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంలో అన్ని రిజిస్టర్లను అందుబాటులో ఉంచాలన్నారు. చిన్నారులకు, గర్భిణులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పేర్కొన్నారు. అనంతరం గాంధీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

నిర్మల్‌చైన్‌గేట్: ప్రజాయుద్ధనౌక గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను నిర్మల్‌లోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం అంబేద్కర్ యువజన సంఘం, మాల మహానాడు ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంజయ్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ కోరాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోల్ల వెంకటస్వామి, మురళీధర్, ఈర్రోళ్ల పురుషోత్తం, సాధ విజయ్, ముత్యం , మమాడ మండల అధ్యక్షులు దేవ్వళ్ల మధు, ఆకుల రమేశ్, సతీశ్, భూమేశ్, రాజేందర్, నవీన్, రాజు, ప్రశాంత్, రవీందర్, గణేశ్ పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుల నియామకం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాలోని మండలాలకు బీజేపీ నూతన అధ్యక్షులను జిల్లా కౌన్సిల్ సభ్యులను ఆపార్టీ తెలంగాణ ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గురువారం ప్రకటించారు. మామడ మండల అధ్యక్షునిగా రంజిత్‌కుమార్, కౌన్సిల్ సభ్యుడిగా బోయ నర్సయ్య, లక్ష్మణచాంద మండలాధ్యక్షుడిగా గాండ్ల నరసయ్య, కౌన్సిల్ సభ్యులుగా గుడ్ల రంజిత్, సారంగాపూర్ మండల అధ్యక్షునిగా కాల్వ నరేశ్, కౌన్సిల్ మెంబర్ చౌహాన్ దిలీప్, దిలావర్‌పూర్ అధ్యక్షుడిగా అయిండ్ల నర్సారెడ్డి, కౌన్సిల్ సభ్యుడిగా పిసరి శైలేశ్వర్, నర్సాపూర్ మండల అధ్యక్షుడిగా బర్కుంట నరేందర్, కౌన్సిల్ సభ్యుడిగా ఎం.వినోద్‌రెడ్డి, నిర్మల్ మున్సిపాలిటీ–1 అధ్యక్షుడిగా ఆకుల కార్తీక్, కౌన్సిల్ సభ్యుడిగా అల్లం భాస్కర్, నిర్మల్ మున్సిపాలిటీ–2 అధ్యక్షుడిగా సుంకరి సాయి, కౌన్సిల్ సభ్యుడిగా శ్రీరామోజి నరేశ్, బాసర మండల అధ్యక్షుడిగా పుట్నాల సాయినాథ్, కౌన్సిల్ సభ్యుడిగా బిద్దూరు రమేశ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

స్పర్శలేని మచ్చలుంటే వైద్యులను సంప్రదించాలి


లక్ష్మణచాందలో మాట్లాడుతున్న హరికుమార్

భైంసారూరల్: స్పర్శలేని మచ్చలుంటే వైద్యులను సంప్రదించాలని వైద్యులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని తిమ్మాపూర్, వానల్‌పాడ్, దేగాం, చుచుంద్, మిర్జాపూర్, కామోల్, వాలేగాం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో కుష్ఠు వ్యాధి నివారణపై ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నరేశ్ విద్యార్థులకు కుష్ఠు వ్యాధి లక్షణాలు, వ్యాపించే తీరును వివరించారు. అనంతరం కుష్ఠు వ్యాధి నివారణ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్యులు సుమయ్య, ముజాయిద్, సిబ్బంది సుజాత, శాంత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: లెప్రసీ(కుష్ఠు) వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్ఈఓ హరి కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సహకార జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. లెప్రసీ వ్యాధిపై అవగాహన కల్పించారు. వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ భోజన్న, సహాయ ఆరోగ్య కార్యకర్త శివకృష్ణ గౌడ్, ఏఎన్ఎం యాస్మిన్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

బాబా ఆలయంలో పూజలు

కుంటాల: మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. వివిధ గ్రామాల మహిళలు పాదయాత్రగా ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

కేంద్ర మంత్రికి వినతి

కడెం: హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని గురువారం బాసర బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని మిద్దెచింత గ్రామానికి విద్యుత్, గండిగోపాల్‌పూర్‌కు త్రీ ఫేజ్ కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. అటవీశాఖ మంత్రితో మాట్లాడి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారని శ్రీనివాస్ పేర్కొన్నారు.

పేదలకు అన్నదానం

కుంటాల: ముధోల్ మండలం కిర్గుల్(బి) గ్రామం స్వర్గీయ అంగోల్ల రాజారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు అంగోల్ల దత్తారెడ్డి పేదలకు అన్నదానం కోసం భైంసా ఫుడ్ బ్యాంక్‌కు ఆర్థికసాయం అందజేశారు. ఫుడ్ బ్యాంక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కల్లూరు, బూరుపల్లి (కె) గ్రామాల సరిహద్దులోని 45 మంది పేదలు, యాచకులకు అన్నదానం చేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

కడెం: ఉట్నూర్‌లో ఎస్‌బీఐ ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగ సంఘ నాయకుడు, మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగులకు ఎనేబుల్ ఇండియా, క్యాడర్ ఎన్‌జీవోల ద్వారా బ్యాంకు రుణాలు అందిస్తారని పేర్కొన్నారు. సాయన్న, క్రాంతి, నరేశ్, రామన్న తదితరులున్నారు.

సివిల్ రైట్స్ డే

కడెం: మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా అంటరానితనం , కులవివక్ష తదితర అంశాల గురించి ఆర్ఐ తక్కన్న గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇందులో మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న ఉన్నారు.

ప్రభుత్వ పనులకు ఇసుక అనుమతులు

లోకేశ్వరం: మండలంలోని సుద్దవాగు నుంచి ఇసుకను ప్రభుత్వ పనులకే ఉపయోగించాలని తహసీల్దార్ మోతీరాం అన్నారు. గురువారం మండలంలోని సాథ్గాం గ్రామ శివారులోని సుద్దవాగు ఇసుకను తహసీల్దార్ పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలించకుండా తహసీల్దార్ కార్యాలయంలో అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్, ఆర్ఐ బాలకిషన్, సర్వేయర్ ఉన్నారు.

ఆలయ వార్షిక ఉత్సవాలు

ఖానాపూర్: సాయిబాబా ఆలయ వార్షిక ఉత్సవాల్లో భాగంగా గురువారం గణపతి పూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, అంకురారోపణ, అఖండ దీప స్థాపనం, మహా సుదర్శన యంత్ర స్థాపన తదితర పూజలు నిర్వహించారు. రామోజుల రామకృష్ణశర్మ, శశిధర్ శర్మ ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

భైంసాటౌన్: పట్టణంలోని రెయిన్‌బో జూనియర్ కళాశాలలో పోలీసులు గురువారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించి నట్లు పట్టణ ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.

కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నిరసన


నిర్మల్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు


భైంసాలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు


కుభీర్‌లో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నిర్మల్‌టౌన్: మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ..ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రాంకిషన్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పాలనను నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీపార్క్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సుభాశ్‌రావు, మహేశ్‌రెడ్డి, జీవన్, గండ్రత్ రమేశ్, అక్రమ్ అలీ, నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని గాంధీగంజ్ గేట్ వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి, తదితరులున్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరు, కుంటాల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహాలకు వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పెంటవార్ దశరథ్, బొంతల పోశెట్టి, శ్రీనివాస్‌రావు, రజనీకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని రాజూర, పుస్పూర్, లోకేశ్వరం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. బీఆర్ఎస్ సమన్వయకర్త రమాదేవి, గంగాధర్, ప్రశాంత్, అనిల్, భోజన్న, ఈర్ల గణేశ్, దిగంబర్, హరీశ్, గణేశ్, ప్రకాశ్ ఉన్నారు.

ఖానాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి పార్టీ పిలుపు మేరకు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. గౌరీకర్ రాజు, అబ్దుల్ కలీల్, సుమన్, గోపాల్, శ్రావణ్, చంద్రహాస్, కళావతి, మెహరాజ్, షోయబ్, నసీర్, వాహబొద్దీన్, రమేష్, షఫీ, అర్షద్, రఘు, నరేశ్, సాయి, కరీం తదితరులు ఉన్నారు.

కుభీర్: మండలకేంద్రంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మండల నాయకులు వినతిపత్రం అందించారు. మండల మాజీ ఉపాధ్యక్షుడు మోహినొద్దీన్, పిరాజీ, మాజీ సర్పంచ్ జి.బాబు, నాయకులు కాశీనాథ్, పోతన్న, లింగన్న ఉన్నారు.

కడెం: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ నాయకులు కడెంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, రాము గౌడ్, తిరుపతిరెడ్డి, రఫీక్, మల్లారెడ్డి, రంజిత్, మల్లేశ్, నరేశ్, తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌గా సుజాత

ఖానాపూర్: ఖానాపూర్ నూతన తహసీల్దార్‌గా గురువారం ఐ.సుజాత బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన శివరాజ్ కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా ఖానాపూర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నూతన తహసీల్దార్‌ను, బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు శాలువాలతో సన్మానించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పడాల లక్ష్మీనారాయణ, కోమటిపెల్లి వేణుగోపాల్, జర్నలిస్టులు రాజశేఖర్, దేవేందర్, శ్రీనివాస్, శంకర్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

భైంసారూరల్: సైబర్ నేరాలపై అవగాహన పెంచుకున్నప్పుడే మోసపోకుండా ఉంటామని ఎస్సై మాలిక్ అన్నారు. గురువారం మండలంలోని వానల్‌పాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. హెచ్ఎం గంగాధర్, ఉపాధ్యాయులు గణపతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ముధోల్: మండలంలోని బ్రాహ్మణ్‌గావ్, అష్ట గ్రామాల్లో ఇటీవల పలువురు మృతిచెందగా బాధిత కుటుంబాలను ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పరామర్శించారు. మృతికి కారణాలను తెలుసుకొని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అండగా ఉంటానని భరోసా నిచ్చారు. నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

భైంసాటౌన్: అంకితభావంతో విధులు నిర్వహిస్తే గుర్తింపు లభిస్తుందని ఆర్డీవో కోమల్‌రెడ్డి అన్నారు. కుంటాల మండలం కల్లూరుకు చెందిన సౌమ్య భైంసాలోని ఆర్డీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం పొందింది. గురువారం ఆర్డీవో కార్యాలయంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. సంఘం ఉపాధ్యక్షుడు మగ్గిడి దిగంబర్, వంచిత్ బహుజన్ అగాడి నాయకులు, దేవిదాస్ హస్తే, సుంకెట పోశెట్టి, గంగాధర్ ఉన్నారు.

వీడ్కోలు వేడుకలు

సారంగపూర్: ప్రణాళికతో చదివి పదోతరగతి వార్షిక ఫలితాల్లో ప్రతిభ కనబర్చాలని ఎస్సై సాయికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో గురువారం వీడ్కోలు వేడుకలు నిర్వహించగా ఎస్సై హాజరై మాట్లాడారు. కరస్పాండెంట్ రమణారావు, ఉపాధ్యాయలు ఉన్నారు.